# IIT Hyderabad hosts 1,000 young minds for Innovation Day, launches first-ever Inter-IIT UG Innovation Meet (RISE 2026)

**Highlights**

- **Innovation Day** at IIT Hyderabad brought together innovation showcases, exhibitions, and the **first Inter-IIT Undergraduate Innovation Meet (RISE 2026).**
- **Over 1,000 participants** from IITs and nearby engineering colleges witnessed student-led innovations from **10 IITs across India**.
- **₹15 lakh prize pool**, supported by **Cyient Foundation**, recognised outstanding undergraduate innovation.

**Hyderabad, January 3, 2026:** The Indian Institute of Technology Hyderabad (IITH) hosted the **3rd Innovation Day** on its campus, bringing together students, innovators, faculty, industry leaders, and policymakers for a day-long **celebration of creativity and technology-driven problem-solving**. Organized to showcase student-driven innovations and foster collaboration across institutions, the event featured exhibitions and live demonstrations. The day is also marked by the **first-ever Inter-IIT Undergraduate Innovation Meet – RISE 2026 (Reimagining Innovation in Science and Engineering @ IITs)**, a national-level platform for undergraduate innovators from IITs. The event was graced by **Chief Guest Dr. BVR Mohan Reddy** and **Guest of Honour Shri Jayesh Ranjan, IAS**, in the presence of **Prof. B. S. Murty, Director, IITH**, senior faculty members, industry partners, and over **1,000 participants**.

**Innovation Day** reflected the vision of IITH in embedding innovation early in the academic journey and creating pathways for students to translate ideas into impactful solutions. The campus transformed into a vibrant innovation hub as students from IITs and neighbouring engineering colleges engaged with cutting-edge ideas spanning technology, sustainability, healthcare, and societal applications.

**Chief Guest Dr BVR Mohan Reddy** inspired attendees, conveying that this event comes at a crucial time for India, marked by both opportunities and challenges. He noted that achieving the vision of a USD 30-trillion economy will require strong talent, markets, capital, supportive policies, and institutions that foster innovation. Highlighting the role of IIT Hyderabad, he said such institutions nurture problem-solvers by strengthening fundamentals and encouraging hands-on learning, contributing to the goal of building a nation known for innovation.

**Prof. B. S. Murty, Director, IIT Hyderabad**, said: *"Innovation is in the DNA of IITH as our motto is "Inventing & Innovating in Technology for Humanity (IITH)". We consciously nurture innovation from the very first year of undergraduate education. This is the 3rd Innovation Day at IITH, which embodies this philosophy, and the launch of the first-ever Inter-IIT Undergraduate Innovation Meet marks a step towards fostering a shared innovation culture across IITs. Bringing together young innovators from multiple IITs on one platform will inspire hundreds of participants today and many more in the years to come."*

**Nikhil Chakravarthi J, Director, Commissionerate of Industries, Government of Telangana**, also addressed the gathering and expressed his pleasure at being part of the programme at **IIT Hyderabad**, noting that the institute stands at the forefront of technological innovation and is a source of pride for the State. He commended initiatives such as **BUILD**, **BHARATI**, and the **Patent-a-Day**

programme for strengthening the innovation ecosystem. Highlighting the State Government's proactive support, he referred to key measures including **interest subvention schemes, SGST reimbursements, T-Hub, and funding support for manufacturing industries**, aimed at fostering innovation and entrepreneurship and facilitating bridging academia–industry gaps and building a robust incubation ecosystem at IITH."

**First-Ever Inter-IIT Undergraduate Innovation Meet:**

A key highlight of the Day was the **first-ever Inter-IIT Undergraduate Innovation Meet (RISE 2026, Reimagining Innovation in Science and Engineering @ IITs)**, hosted by IITH. The competition drew **100+ applications** from undergraduate teams across IITs, with **30+ teams shortlisted** and **20+ teams** pitching their innovations on campus.

Teams from **10 IITs** participated, including **IIT Hyderabad, IIT Madras, IIT Kanpur, IIT Mandi, IIT BHU, IIT Kharagpur, IIT Bhubaneswar, IIT Guwahati, IIT Jammu, and IIT Patna** — highlighting the growing momentum of undergraduate innovation across the IIT ecosystem.

**Awards and Industry Support:**
The Inter-IIT UG Innovation Meet **– RISE 2026** featured a **total prize pool of ₹15 lakh**, supported by **Cyient Foundation**, reinforcing strong industry–academia engagement in nurturing early-stage innovation.

- **Winner:** ₹5 lakh
- **First Runner-up:** ₹3 lakh
- **Second Runner-up:** ₹2 lakh
- **Five Special Awards** of **₹1 lakh each** for **first-year undergraduate students**

These awards recognised originality, technical depth, societal relevance, and scalability of ideas.

**Building a National Innovation Culture:**

Talking about the overall program, **Prof. C. Malla Reddy,** Dean of **Innovation, Translation & Start-ups** (ITS) at IITH, shared that, *"Innovation Day and RISE 2026 reaffirmed IITH's role as a* ***national hub for student-driven innovation****, encouraging interdisciplinary thinking, peer learning, and early exposure to entrepreneurship. By hosting the Inter-IIT UG Innovation Meet, IITH has laid the groundwork for a recurring national platform that fosters collaboration, healthy competition, and the exchange of ideas among undergraduate innovators across the IIT system."*

---

**About IIT Hyderabad:**
IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and start-ups in a short span of 17 years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7$^{th}$ among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6$^{th}$ in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 664 and 270 in the QS World and Asian University Ranking 2026, respectively (among the top 10% of global institutions in citations per faculty). IITH secured 46 positions by 31 faculties in the Global Top 2% Scientists World list 2025 released by Stanford University (SU) in collaboration with Elsevier across two categories. IITH has been striving for excellence with a motto of "Inventing & Innovating in Technology for Humanity (IITH)".

With 340+ full-time faculty, 360+ non-teaching staff and 5,700+ students (PG+PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5260+ R&D projects worth of Rs. 1650+ Cr (Rs. 335+ Cr funding in 2024-25, i.e. Rs. 1+ Cr per faculty, one of the largest per capita

funding among IITs), 12,850+ publications, 2,48,500+ citations, 154 h-index, 710+ patents (210+ Patents in 2024, the largest per capita patents filed among IITs), and about 335+ Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** ***https://www.iith.ac.in/*** **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

**ఇన్నోవేషన్ డే సందర్భంగా 1,000 మంది యువ మేధావులకు ఆతిథ్యం ఇచ్చిన ఐఐటీ హైదరాబాద్; తొలి అంతర్-ఐఐటీ అండర్‌గ్రాడ్యుయేట్ ఇన్నోవేషన్ మీట్ (RISE 2026) ప్రారంభం**

**హైలైట్స్:**

- **ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించిన ఇన్నోవేషన్ డేలో ఇన్నోవేషన్ షోకేసులు, ప్రదర్శనలు మరియు తొలి అంతర్-ఐఐటీ అండర్‌గ్రాడ్యుయేట్ ఇన్నోవేషన్ మీట్ – RISE 2026 చోటుచేసుకున్నాయి.**
- **దేశవ్యాప్తంగా 10 ఐఐటీలకు చెందిన విద్యార్థుల ఆవిష్కరణలను వీక్షించేందుకు ఐఐటీలు మరియు సమీప ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 1,000 మందికిపైగా పాల్గొన్నారు.**
- **సైయెంట్ ఫౌండేషన్ మద్దతుతో ₹15 లక్షల ప్రైజ్ పూల్ ద్వారా ఉత్తమ అండర్‌గ్రాడ్యుయేట్ ఆవిష్కరణలకు గుర్తింపు లభించింది.**

**Hyderabad, January 3, 2026:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (IITH) తన క్యాంపస్‌లో 3వ ఇన్నోవేషన్ డేను నిర్వహించి, విద్యార్థులు, ఆవిష్కర్తలు, అధ్యాపకులు, పరిశ్రమ నాయకులు మరియు విధాన రూపకర్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. విద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందిన ఆవిష్కరణలను ప్రదర్శించడం మరియు సంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రదర్శనలు మరియు ప్రత్యక్ష డెమోలను ఏర్పాటు చేశారు.

ఈ రోజు ప్రత్యేకతగా, ఐఐటీల అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం జాతీయ స్థాయి వేదికగా తొలి అంతర్-ఐఐటీ అండర్‌గ్రాడ్యుయేట్ ఇన్నోవేషన్ మీట్ – RISE 2026 (Reimagining Innovation in Science and Engineering @ IITs) ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. బీవీఆర్ మోహన్ రెడ్డి, గౌరవ అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ఐఏఎస్ అధికారి శ్రీ జయేష్ రంజన్ హాజరయ్యారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. ఎస్. మూర్తి, సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు, పరిశ్రమ భాగస్వాములు మరియు 1,000 మందికిపైగా పాల్గొన్నారు.

ఇన్నోవేషన్ డే, విద్యా ప్రయాణ ప్రారంభ దశ నుంచే ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, ఆలోచనలను సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలుగా మలచే మార్గాలను సృష్టించాలన్న ఐఐటీ హైదరాబాద్ దృక్పథాన్ని ప్రతిబింబించింది. ఐఐటీలు మరియు సమీప ఇంజినీరింగ్ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు సాంకేతికత, సస్టైనబిలిటీ, ఆరోగ్య సంరక్షణ మరియు సామాజిక అవసరాలపై ఆధారిత వినూత్న ఆలోచనలతో క్యాంపస్‌ను ఉత్సాహభరితమైన ఇన్నోవేషన్ హబ్‌గా మార్చారు.

**ముఖ్య అతిథి డా. బీవీఆర్ మోహన్ రెడ్డి** ఈ కార్యక్రమం భారతదేశానికి అత్యంత కీలక సమయంలో జరుగుతోందని, ఇది అవకాశాలతో పాటు సవాళ్లను కూడా కలిగి ఉందని పాల్గొన్న వారిని ప్రేరేపిస్తూ పేర్కొన్నారు. **అమెరికన్ డాలర్లలో 30 ట్రిలియన్**

**ఆర్థిక వ్యవస్థ** అనే లక్ష్యాన్ని సాధించాలంటే శక్తివంతమైన ప్రతిభ, మార్కెట్లు, మూలధనం, అనుకూల విధానాలు మరియు వినూత్నతను ప్రోత్సహించే సంస్థలు అవసరమని ఆయన అన్నారు. **ఐఐటీ హైదరాబాద్** వంటి సంస్థలు విద్యార్థుల మౌలిక సూత్రాలను బలపరచి, ప్రాయోగిక అభ్యాసాన్ని ప్రోత్సహించడం ద్వారా సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందిస్తున్నాయని పేర్కొంటూ, వినూత్నతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశాన్ని నిర్మించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు.

**ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. ఎస్. మూర్తి మాట్లాడుతూ:**

"మానవాళి కోసం సాంకేతికతలో ఆవిష్కరణలు, వినూత్నత' అన్న మా నినాదానికి అనుగుణంగా, ఇన్నోవేషన్ ఐఐటీ హైదరాబాద్ డీఎన్ఏలో భాగం. అండర్‌గ్రాడ్యుయేట్ విద్యలో మొదటి సంవత్సరంనుంచే ఆవిష్కరణలను మేము ప్రోత్సహిస్తున్నాము. ఇది ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మూడవ ఇన్నోవేషన్ డే. తొలి అంతర్-ఐఐటీ అండర్‌గ్రాడ్యుయేట్ ఇన్నోవేషన్ మీట్ ప్రారంభం ద్వారా ఐఐటీల మధ్య ఒక సామూహిక ఇన్నోవేషన్ సంస్కృతిని పెంపొందించే దిశగా ఇది ఒక కీలక అడుగు. అనేక ఐఐటీలకు చెందిన యువ ఆవిష్కర్తలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా నేటి పాల్గొనేవారితో పాటు భవిష్యత్తులో మరెందరికో ప్రేరణ కలుగుతుంది."

నిఖిల్ చక్రవర్తి జే, **డైరెక్టర్, ఇండస్ట్రీస్ కమిషనరేట్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సమావేశంలో ప్రసంగిస్తూ:**

**ఐఐటీ హైదరాబాద్** కార్యక్రమంలో భాగం కావడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సంస్థ సాంకేతిక పరిశోధనలో ముందంజలో ఉన్నదని, రాష్ట్రానికి గర్వకారణమని ఆయన అన్నారు. **BUILD**, **BHARATI**, మరియు **Patent-a-Day** కార్యక్రమాలను విద్యార్థుల వినూత్నతా పరిసరాన్ని బలపరచడంలో కీలకంగా ఉన్నవని ఆయన ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహక చర్యల ద్వారా, **వడ్డీ సబ్సిడీ పథకాలు, SGST రీయింబర్స్‌మెంట్స్, T-Hub, తయారీ పరిశ్రమలకు ఫండింగ్ మద్దతు** వంటి కీలక చర్యలు తీసుకోవడం ద్వారా, వినూత్నత, పారిశ్రామికతను ప్రోత్సహించడం, అకాడమియా-ఇండస్ట్రీ మధ్య అంతరాన్ని తగ్గించడం, మరియు ఐఐటీ హైదరాబాద్‌లో దృఢమైన ఇన్క్యుబేషన్ పరిసరాన్ని నిర్మించడం లక్ష్యంగా ఉన్నదని ఆయన తెలిపారు.

**తొలి అంతర్-ఐఐటీ అండర్‌గ్రాడ్యుయేట్ ఇన్నోవేషన్ మీట్:**

ఈ రోజు ముఖ్య ఆకర్షణగా నిలిచింది ఐఐటీ హైదరాబాద్ ఆతిథ్యం ఇచ్చిన తొలి అంతర్-ఐఐటీ అండర్‌గ్రాడ్యుయేట్ ఇన్నోవేషన్ మీట్ – **RISE 2026**. ఈ పోటీలో ఐఐటీలకు చెందిన అండర్‌గ్రాడ్యుయేట్ బృందాల నుంచి 100కుపైగా దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 30కుపైగా బృందాలను షార్ట్‌లిస్ట్ చేసి, 20కుపైగా బృందాలు క్యాంపస్‌లో తమ ఆవిష్కరణలను ప్రదర్శించాయి.

ఈ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ మద్రాస్, ఐఐటీ కాన్పూర్, ఐఐటీ మండీ, ఐఐటీ బీహెచ్‌యూ, ఐఐటీ ఖరగ్‌పూర్, ఐఐటీ భువనేశ్వర్, ఐఐటీ గువాహటి, ఐఐటీ జమ్ము మరియు ఐఐటీ పట్నా సహా మొత్తం 10 ఐఐటీల బృందాలు పాల్గొన్నాయి. ఇది ఐఐటీ వ్యవస్థలో అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో ఆవిష్కరణలకు పెరుగుతున్న ఉత్సాహాన్ని చాటుతోంది.

## అవార్డులు మరియు పరిశ్రమ మద్దతు:

అంతర్-ఐఐటీ యూజీ ఇన్నోవేషన్ మీట్ – RISE 2026 లో మొత్తం ₹15 లక్షల ప్రైజ్ పూల్‌ను సైయెంట్ ఫౌండేషన్ మద్దతుతో ప్రకటించారు. ఇది ప్రారంభ దశ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో పరిశ్రమ–అకాడమియా భాగస్వామ్యాన్ని బలపరుస్తుంది.

- విజేత: ₹5 లక్షలు
- ప్రథమ రన్నర్-అప్: ₹3 లక్షలు
- ద్వితీయ రన్నర్-అప్: ₹2 లక్షలు
- మొదటి సంవత్సరం అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఐదు ప్రత్యేక అవార్డులు – ఒక్కొక్కటి ₹1 లక్ష

ఈ అవార్డులు ఆలోచనల వైవిధ్యం, సాంకేతిక లోతు, సామాజిక ప్రాముఖ్యత మరియు విస్తరణ సామర్థ్యాన్ని ఆధారంగా ఇచ్చారు.

## జాతీయ స్థాయి ఇన్నోవేషన్ సంస్కృతి నిర్మాణం:

మొత్తం కార్యక్రమంపై స్పందిస్తూ, ఐఐటీ హైదరాబాద్‌లోని ఇన్నోవేషన్, ట్రాన్స్‌లేషన్ & స్టార్టప్స్ (ITS) డీన్ ప్రొఫెసర్ సి. మల్లారెడ్డి మాట్లాడుతూ:
“ఇన్నోవేషన్ డే మరియు RISE 2026, విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగే ఆవిష్కరణలకు జాతీయ కేంద్రంగా ఐఐటీ హైదరాబాద్ పాత్రను మరింత బలపరిచాయి. ఇవి అంతరశాఖ ఆలోచనలను, సహచరుల మధ్య నేర్చుకునే అవకాశాలను మరియు ప్రారంభ దశలోనే ఉద్యమిత్వానికి పరిచయాన్ని ప్రోత్సహిస్తాయి. అంతర్-ఐఐటీ అండర్‌గ్రాడ్యుయేట్ ఇన్నోవేషన్ మీట్‌ను నిర్వహించడం ద్వారా, ఐఐటీల అంతటా అండర్‌గ్రాడ్యుయేట్ ఆవిష్కర్తల మధ్య సహకారం, ఆరోగ్యకరమైన పోటీ మరియు ఆలోచనల మార్పిడిని ప్రోత్సహించే పునరావృత జాతీయ వేదికకు ఐఐటీ హైదరాబాద్ పునాది వేసింది.”. ”

---

## <u>ఐఐటీ హైదరాబాద్ గురించి:</u>

2008లో స్థాపితమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (IITH), కేవలం 17 సంవత్సరాల వ్యవధిలోనే విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు స్టార్టప్స్ రంగాల్లో విశిష్ట స్థాయిని సాధించింది. **నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF)-2025**లో ఐఐటీ హైదరాబాద్ ఇంజినీరింగ్ సంస్థలలో **7వ ర్యాంక్**ను సాధించింది (ఈ ఏడాది ఒక ఫస్ట్-జెనరేషన్ ఐఐటిని అధిగమించింది). అదే విధంగా **ఇన్నోవేషన్ విభాగంలో 6వ ర్యాంక్**ను పొందింది. NIRF ప్రారంభమైనప్పటి నుంచి ఐఐటీ హైదరాబాద్ నిరంతరం టాప్-10 ఇంజినీరింగ్ సంస్థలలో తన స్థానాన్ని నిలుపుకుంటూ వస్తోంది.

**QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026**లో ఐఐటీ హైదరాబాద్‌కు **664వ ర్యాంక్**, అలాగే **QS ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026**లో **270వ ర్యాంక్** లభించింది. అధ్యాపకుల పబ్లికేషన్లకు లభించిన సిటేషన్ల పరంగా ఇది ప్రపంచవ్యాప్తంగా టాప్ 10% సంస్థలలో ఒకటిగా నిలిచింది.

స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ (SU) మరియు ఎల్సీవియర్ సంయుక్తంగా విడుదల చేసిన **Global Top 2% Scientists World List 2025**లో ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన **31 మంది అధ్యాపకులు, మొత్తం 46 స్థానాలు** రెండు విభాగాలలో సాధించారు. "**మానవాళి కోసం సాంకేతికతలో ఆవిష్కరణలు, వినూత్నత**" (Inventing & Innovating in Technology for Humanity – IITH) అనే నినాదంతో ఐఐటీ హైదరాబాద్ నిరంతరం శ్రేష్ఠత వైపు అడుగులు వేస్తోంది.

ప్రస్తుతం ఐఐటీ హైదరాబాద్‌లో **340కుపైగా ఫుల్‌టైమ్ అధ్యాపకులు**, **360కుపైగా నాన్-టీచింగ్ సిబ్బంది**, మరియు **5,700కుపైగా విద్యార్థులు** ఉన్నారు (వారిలో సుమారు **60% పీజీ మరియు పీహెచ్‌డీ విద్యార్థులు**). సంస్థకు బలమైన పరిశోధన దృష్టి ఉంది.

ఐఐటీ హైదరాబాద్‌లో ఇప్పటివరకు **5,210కుపైగా ఆర్ & డీ ప్రాజెక్టులు** (మొత్తం విలువ **₹1,640 కోట్లకు పైగా**) నిర్వహించబడ్డాయి. **2024–25 విద్యా సంవత్సరంలోనే ₹335 కోట్లకు పైగా నిధులు** సమకూరాయి — ఇది ఒక్కో అధ్యాపకుడికి సగటున **₹1 కోటి పైగా నిధులు**, ఐఐటీలలో అత్యధిక పర్-క్యాపిటా ఫండింగ్‌లలో ఒకటి.

ఇప్పటివరకు **12,850కుపైగా పరిశోధనా ప్రచురణలు**, **2,48,500కుపైగా సిటేషన్లు**, **154 హెచ్-ఇండెక్స్**, మరియు **630కుపైగా పేటెంట్లు** ఐఐటీ హైదరాబాద్ సాధించింది. ఇందులో **2024లో మాత్రమే 210కుపైగా పేటెంట్లు** దాఖలు చేయబడినవి — ఇది ఐఐటీలలో అత్యధిక పర్-క్యాపిటా పేటెంట్లుగా నిలిచింది.

అదేవిధంగా, ఐఐటీ హైదరాబాద్ నుంచి వెలసిన **335కుపైగా స్టార్ట్‌అప్స్** ఇప్పటివరకు **1,100కుపైగా ఉద్యోగాలు** సృష్టించడమే కాకుండా, సుమారు **₹1,500 కోట్లకు పైగా ఆదాయం** సాధించాయి.

---


మాతో కనెక్ట్ అవ్వండి:

తాజా సమాచారం కోసం మా **Instagram, LinkedIn, Twitter, Facebook, మరియు YouTube** ఖాతాలను అనుసరించండి.

మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్: **https://www.iith.ac.in/**

ఐఐటీ హైదరాబాద్‌కు సంబంధించిన అన్ని ప్రెస్ రిలీజ్‌లు/నోట్లు: **https://pr.iith.ac.in/press-release**

📞 సెల్: **8331036099** | ✉ ఇమెయిల్: **pro@iith.ac.in**